షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక









సంపుటి : 1 సంచిక : 241 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 1 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 241 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thurasday 1 August 2024 PAGES : 8 PRICE : 3/-


## కేరళకు ముందే చెప్పాం..

- వయనాడ్ విలయంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుంది
- రాష్ట్రానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తాం
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగింది



## మహిళల, చిన్నారుల భద్రతకు రూ.13,412కోట్లు ఖర్చు

- వివిధ పథకాలు, కార్యక్రమాల కింద కేంద్ర ప్రభుత్వం రూ.13,412కోట్లు ఖర్చు చేస్తోంది
- అలాగే రాష్ట్రాల సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75కోట్లు
- సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీల ఆధునికీకరణకు మరో రూ.354.25కోట్లు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





## తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణ చేసిన జిష్ణుదేవ్ వర్మ

- ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాటు పలువురు మంత్రులు హాజరు
- జస్టిస్ అలోక్ అరాధేతో ప్రమాణస్వీకారం చేయించిన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించిన జస్టిస్ అలోక్ అరాధే

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం ప్రమాణం చేశారు. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే, పుష్పగచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మండలి చైర్మన్ - మిగతా3లో

# ద్రవ్యవినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం

- సబితా ఇంద్రారెడ్డి టార్గెట్‌గా ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం
- సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లుకు శాసన సభ ఆమోదం
- "నువ్వు కాంగ్రెస్‌లోకి వస్తే ముఖ్యమంత్రిని అవుతానని సబితక్క నాకు చెప్పారు
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయమని నాకు సబితక్క చెప్పి ఆమె మాత్రం టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారు
- నన్ను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాలని నేను చెప్పాను.



హైదరాబాద్

ద్రవ్యవినిమయ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యే బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం అసెంబ్లీ రేపటి (గురువారం)కి వాయిదా పడింది. ఈరోజు ఉదయం 10 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిల్లుపై చర్చను మొదలుపెట్టారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ మాట్లాడటం పట్ల మంత్రులు అభ్యంతరం తెలిపారు. ఒకానొక సమయంలో మంత్రులు వర్సెస్ కేటీఆర్ అన్నట్లు సీన్ మారిపోయింది. ఆపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్లు ఇచ్చారు. కాగా.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి, సీఎం రేవంత్ వ్యాఖ్యలు చేయడం సభలో దుమారాన్ని రేపింది. సభలో గందరగోళం నెలకొనడంతో కొద్దిసేపు సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు. వాయిదా అనంతరం సబితకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని - మిగతా3లో



## జనగణన పట్టదా?

- కేంద్రాన్ని నిలదీసిన సోనియాగాంధీ
- జనాభాలెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతో దేశంలో ఇతమిత్థమైన జనాభా ఎంతో తెలియకుండా పోతుంది
- 2021లో జనాభాలెక్కల సేకరణ జరగాల్సి ఉన్నప్పటికీ అలాంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా తెలుస్తోంది
- కేంద్ర బడ్జెట్ 2024-25లో రైతులు, యువత డిమాండ్లను పట్టించుకోలేదు
- పలు కీలక రంగాలకు కేటాయింపుల్లో న్యాయం జరగలేదు



## సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

- సింగరేణిని ప్రైవేటీకరణ అంశంపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నకు పార్లమెంటు వేదికగా మరోసారి స్పష్టం చేసిన కేంద్రమంత్రి
- గనుల వేలం వేయడం నిరంతర ప్రక్రియని వెల్లడించిన కిషన్ రెడ్డి
- ఇందులో ప్రభుత్వాలతో పాటుగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటాయి

న్యూఢిల్లీ

సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచనేదీ కేంద్రప్రభుత్వానికి లేదని పార్లమెంటు వేదికగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. 24 జూలై నాడు పార్లమెంటు వేదికగా ఓ ప్రశ్నకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మౌఖికంగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం, కేంద్రప్రభుత్వం వాటా 49 శాతం ఉండగా.. కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఇదే ప్రశ్నను.. బుధవారం (31 జూలై, 2024) నాడు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడగగా కేంద్రమంత్రి లిఖితపూర్వక - మిగతా3లో

# శామీర్ పేట పంచాయతీని తూము కుంట మున్సిపల్‌లో విలీనం చేస్తే ఉద్యమిస్తాం

**శామీర్ పేట లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో హెచ్చరించిన బిజెపి జిల్లా నాయకులు**

షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి జులై 31

దశాబ్దాల చరిత్ర కలిగి ఉన్న శామీర్ పేట పంచాయతీని తూము కుంట మున్సిపల్ లో విలీనం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిజెపి జిల్లా నాయకులు సుదర్శన్ హెచ్చరించారు. బుధవారం శామీర్ పేటలో బిజెపి నాయకుడు సుదర్శన్ నాయకత్వంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం శామీర్ పేట పంచాయతీని తూము కుంట మున్సిపాలిటీలో విలీనం చేయడానికి బిజెపి ఆధ్వర్యంలో తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. శామీర్ పేట పంచాయతీకి రాష్ట్రస్థాయిలో 50 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఉందని అట్టి చరిత్రను ప్రభుత్వం తుడిచి వేసే ప్రక్రియను ఆరంభించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. గత దివంగత సీఎం చెన్నారెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘన చరిత్ర శామీర్ పేటకు ఉందని ఆయన వివరించారు. ఇంత పెద్ద ఘన చరిత్ర కలిగిన



శామీర్ పేట పంచాయతీని తూము కుంట మున్సిపల్ లో విలియం చేయడానికి ప్రభుత్వం ప్రక్రియ మొదలు పెట్టడం పావులు కదపడం సమంజసం కాదని దీన్ని శామీర్ పేట ప్రజలు రాజకీయ పార్టీలకతీతంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన వివరించారు. శామీర్ పేట మండలంలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ విషయంలో వెంటనే స్పందించి శామీర్ పేట పంచాయతీని ప్రభుత్వం తూము కుంట మున్సిపల్ లో విలీనం చేయడని రద్దు చేయించి ప్రత్యేకంగా శామీర్ పేట ను కొత్తగా మున్సిపల్ ఏర్పాటు చేసి చుట్టూ ఉన్న గ్రామాలను శామీర్ పేట లో విలీనం చేసేందుకు అవసరమైన చర్యలను తీసుకునేలా చొరవ తీసుకోవాలని ఈ విషయాన్ని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రమేష్, బిజెపి నాయకులు మురళి పవన్ శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నారి శక్తి అవార్డు గ్రహీత చంద్రకళ రెడ్డిని

## ఘనంగా సన్మానించిన టిజేయూ

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 31:** నారీ శక్తి అవార్డు గ్రహీత కంది శశిధర్ ఫౌండేషన్ చైర్మన్ టీజేయూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ని టీజేయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం ఎస్వీ హొటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షా నూర్ బాబా మాట్లాడుతూ కంది చంద్రకళ రెడ్డికి నారీ శక్తి అవార్డు రావడం సంతోషదాయకమని అన్నారు. కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గా టీజేయూ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అందిస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. అనంతరం నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ టీజేయూ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షా నూర్ బాబా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అలాగే జిల్లా కమిటి



సభ్యులకు వివిధ మండలాల నుంచి హాజరైన టీజేయూ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ మహమ్మద్ యూసుఫ్ మొహమ్మద్ రహమాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి సత్తి రెడ్డి మహేష్ పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ ఆలేరు గుండాల తుర్కపల్లి ఆత్మకూరు మోటకొండూర్ అడ్డ గూడూరు రాజాపేట మండలాల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు నరేష్ బురాన్ గడ్డం నాగరాజు శ్రీనివాస్ సుధాకర్ శ్రీనివాస్ గుండాల మండలం కార్యదర్శి హరికృష్ణ కార్యవర్గ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే

# ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలి

...ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి కోటేశ్వరరావు

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 31:** ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలని అలాగే ఆలేరు పెద్ద వాగు పై నూతన బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన ఆలేరు రెవెన్యూ డివిజన్ సదస్సులో ఆయన ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం గత దశాబ్ద కాలంగా ఉద్యమిస్తున్నా పాలకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. కొత్తగా గెలిచిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రితో మాట్లాడి అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయించాలని



ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ డివిజన్ ఏర్పడక పోవడానికి ముమ్మాటికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. ఆలేరు ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటిస్తే నే ఆలేరు ప్రాంతం ఎంతో కొంత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా డివిజన్ నాయకులు బేజాడి కుమార్ చిరబోయిన రాజయ్య పద్మ సుదర్శన్ ఆర్ సీత ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం సభ్యులు చెక్క వెంకటేష్ ఎండీ సలీం పుర్మెండ్ల బాబు బేతి కృష్ణ హరి బింగి నర్సింహులు బాంబే రవి బర్మా బాబు పద్మ శశిరేఖ తమ్మడి మాధవి కొమ్మిడి లత కర్రె పండరి పి రాఘవ రెడ్డి చిరబోయిన కొమురయ్య కొమ్మిడి గోపాల్ రెడ్డి కె శ్రీకాంత్ రెడ్డి శికిలం వెంకటేష్ నమిలే స్వామి మాటూరి లాలయ్య వంగల నర్సింహారెడ్డి సముద్రాల సత్యం కుండే బీరు మల్లయ్య బరిగె మదార్ కృష్ణ పుర్మ చంద్రయ్య మోటే శ్రీశైలం కొంగరి సాయిరాం కడకంచి బీరయ్య గడ్డం యాదన్న తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి విజయోత్సవ ర్యాలీ







**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 31:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మైలారపు లింబాద్రి జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని పురవీధుల గుండా ఆర్యవైశ్య సంఘ సభ్యులు తో కలిసి అభినందన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ పాల్గొని మైలారపు లింబాద్రిని ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు వ్యాపారవేత్తలు అభిమానులు మైలారపు లింబాద్రిని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు కోరుట్ల పట్టణ అధ్యక్షుడు రాజు కోరుట్ల మండల అధ్యక్షుడు భూసం సతీష్ మల్లాపూర్ మండల అధ్యక్షుడు శివ శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం నాయకుడు బాశెట్టి హరీష్ జిల్లాలోని వివిధ మండలాల పట్టణాల అధ్యక్షులు పాల్గొన్నారు

# లక్ష్మీదేవి పల్లి సేవా లాల్ సేన మండల అధ్యక్షులుగా బోడ బాలు నాయక్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 31:** లక్ష్మీదేవి పల్లి మండలం కేంద్రంలో సేవా లాల్ సేన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి లు లావుడియా వెంకటేష్ నాయక్ గుగులోతు బద్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవా లాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని మండలాలకు కమిటీలను నియమించాలన్న పిలుపు మేరకు ఈరోజు లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులుగా బోఇడ బాలు నాయక్ ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్ ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రాజు నాయక్ అధికార ప్రతినిధిగా రమేష్ నాయక్ లకు నియమించారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని ఆగష్టు 9 వ తేదీ శుక్రవారం నాడు హైదరాబాద్ సరూర్ నగర్ లోని బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో సేవా లాల్ సేన రాష్ట్ర మహాసభను జిల్లా కమిటీ నాయకులు మరియు మండల కమిటీ నాయకులు అలాగే అనుబంధ కమిటీ నాయకులు శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు గురువులు జాతి మనుగడ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సంసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు



10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీల కు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవా లాల్ సేన అని అన్నారు గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవా లాల్ సేన ఎల్లప్పుడూ వెంట ఉంటుందని అన్నారు మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదే విధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ రాజు రవి ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన జర్నలిస్టులకు నివాస స్థలాలు ఇవ్వాలని కోరుట్ల మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి జులై 31:** మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టు లందరికీ నివాస స్థలాలు ఇవ్వాలని బుధవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా అధ్యక్షుడు పాత్రికేయులు ఉరుమడ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అల్లె రాము లు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించగా వారు ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. జగిత్యాల జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు తో పాటు వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50% రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు కోరుట్ల లో ఎవరికి అధికారికంగా ఇండ్ల స్థలాలను ఇళ్లను కేటాయించలేదని అన్నారు, అర్హత ఉన్నవారు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల్లో సీనియారిటీ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతను బట్టి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అల్లే రాము పాత్రికేయులు లింగ ఉదయ్ కుమార్ కొండ్లెపు అర్జున్ కతిరాజ్ శంకర్ చిట్యాల గంగాధర్ వనతడుపుల నాగరాజు కొడూరి ప్రేమ్ చింతోజి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సలెన్స్ గ్లోబల్ ఐకాన్ అవార్డును అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 31:** అప్ని ఆస్పత్రి నిర్వాహకులు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ హేమ రెడ్డి (నిత్య సాయి హాస్పిటల్ మెట్ పల్లి) ఎక్స్ లెన్స్ గ్లోబల్ ఐకాన్ సెకండ్ ఎడిషన్ అవార్డును 2024 సంవత్సరానికి గాను ఇన్ ఫెర్టిలిటీ ఆండ్రాలజీ విభాగాల్లో విశేష సేవలు అందించినందుకు గాను దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో శిల్పాశెట్టి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ హేమ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఇన్ ఫెర్టిలిటీ, ఆండ్రాలజీ విభాగాల్లో విశిష్టమైన సేవలను అందిస్తున్నారు. ఎన్నో కుటుంబాల సంతాన ఉత్పత్తి సమస్యలను పరిష్కరిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించారు. వారి సేవలను గుర్తించిన గ్లోబల్ ఐకాన్ సంస్థ నిర్వాహకులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇన్ ఫెర్టిలిటీ, ఆండ్రాలజీ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచి అవార్డును అందుకున్న గైనకాలజిస్ట్ డాక్టర్ హేమ రెడ్డిని పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## ఆశా వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడడం విడ్డూరం..



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 31:** మెట్ పల్లి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ రయిస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ ఆశా వర్కర్ల సమస్యలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన ఆశ వర్కర్లకు ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గాని..ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గాని వారికి ఎలాంటి సహాయం చేయలేదని విమర్శించారు. బీ ఆర్ ఎస్ హయాంలో ఆశా వర్కర్లకు కనీసం ఆదివారం కూడా సెలవు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దివంగత కొమిరెడ్డి రాములు తీసుకున్న చొరవతో వారికి ఆదివారం సెలవు ఇస్తున్నారని..దీనిని వర్కర్లు చెప్పిన విషయం గమనించాలన్నారు. ర్కర్ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని దీనిపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం మానుకోవాలని సూచించారు గత పది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన పెద్దా పూర్ గురుకుల పాఠశాల సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదిహేను లక్షలు మంజూరు చేయించి అక్కడ స్కూల్ యొక్క మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారని ఆయన తెలియజేశారు ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్ బత్తుల ప్రసాద్ పొన్నాల ఎల్లేష్ పుప్పాల నగేష్ అలీం ఆదిల్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు పండుగ

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 31:** కోరుట్ల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చెదలు సత్యనారాయణను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు అనంతరం చెదలు సత్యనారాయణ స్వయంగా బోనం ఎత్తుకున్నారు సంఘ సభ్యులు పట్టణ ప్రముఖులతో కలిసి ఊరేగింపు తో బోనం తీసుకెళ్ళి అమ్మవారికి మొక్కులు చెల్లించారు ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బండారి శంకర్ కోరుట్ల ఆమ్ సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి సంఘ గౌరవ అధ్యక్షులు కాసుల గంగారెడ్డి అధ్యక్షులు నీలి శ్రీనివాస్ సంఘ కార్యదర్శి అమరేందర్ కిరణ్ రాజలింగం శ్రీధర్ రాజేష్ కౌన్సిలర్ తిరుమల గంగాధర్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత నర్సయ్య భూమయ్య రమేష్ సత్యనారాయణ అజయ్ తదితరులు పాల్గొన్నారు



# కేటీఆర్.. రెచ్చగొట్టకు..

-మొదటిపేజీ తరువాయి

రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్ రెడ్డి ఓ రేంజిలో స్పందిస్తూ స్ట్రాంగ్ కౌంటర్లు ఇచ్చారు.

**కుట్ర ఏంటి..?**

' కేటీఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మోసం అనే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. పదేళ్లు ఏలిన మీరు పది నెలలు నిండని ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. బతుకమ్మ పథకాన్ని ప్రారంభించిన ఏడాది సిరిసిల్లలో నేతన్నలు ఆ చీరలు నేశారా?. మీ బినామీలకు కాంట్రాక్టు ఇచ్చి సూరత్ నుంచి తూకంలో తెచ్చారా?. కమిషన్లు కొట్టి పేదలను మోసం చేశారా.. లేదా?. ఎంఎంటీస్‌ను ఎయిర్ పోర్ట్‌లోనికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు..? దీని వెనుక ఉన్న కుట్ర ఏంటి?. ముచ్చర్ల భూ సేకరణపై వారే ఊహించుకుంటున్నారు. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లలా మారుస్తానని మీలా నేనెప్పుడూ అబద్ధాలు చెప్పలేదు' అని రేవంత్ రెడ్డి ప్రశ్నలు సంధిస్తూ కన్నెర్రజేశారు.

**కేటీఆర్ సవాల్..**

కాగా.. అంతకుముందు కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక



మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు.

**కౌంటర్లే కౌంటర్లు!**

ఈ క్రమంలోనే మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని తెలిపారు. దీనికి తిరిగి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సన్నాసులు గ్రూప్ 2 వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ అవమానిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. జీవో 46సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇక కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. వారికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు ఉందా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మొదటి బడ్జెట్‌కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్‌లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

# ద్రవ్యవినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టగా.. అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో సభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. అయితే సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లుకు శాసన సభ ఆమోదం తెలిపింది.

**సబిత టార్గెట్‌గా...**

కాగా.. సభలో పార్టీ మార్పుల అంశంపైనా వాడీవేడీగా చర్చ జరిగింది. సబితా ఇంద్రారెడ్డి టార్గెట్‌గా ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు. ఒకానొక సమయంలో సబిత కంటితడి కూడా పెట్టారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేశారంటూ ప్రశ్నించారు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు" అంటూ భట్టి విమర్శలు గుప్పించారు. రేవంత్ మాట్లాడుతూ..."నువ్వు కాంగ్రెస్‌లోకి వస్తే ముఖ్యమంత్రిని అవుతానని సబితక్క నాకు చెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయమని నాకు సబితక్క చెప్పి ఆమె మాత్రం టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారు. నన్ను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాలని నేను చెప్పాను. నేను చెప్పే మాట నిజమా..? కాదా..? అని సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి" అని రేవంత్ గట్టిగానే మాట్లాడారు. ఈ క్రమంలో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం 3:30 గంటలకు సభ ప్రారంభమైంది.

**బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన...**

సభ తిరిగి ప్రారంభమైన తరువాత.. మాజీ మంత్రి సబితకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి సీతక్క,



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహిళా గవర్నర్‌పై పాడి కౌశిక్ బూతులు మాట్లాడాడు. నన్ను కూడా మొన్న నాలెడ్జ్ లేదని కౌశిక్ అన్నాడు. నాకు క్షమాపణ చెప్పాడా? వాళ్ళకి ఒక రూల్, మాకు ఒక రూల్ ఆ? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. "మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సార్లు మమ్మల్ని అవమానించారు. మా మైక్ కట్ చేసినా వెల్‌లోకి వెళ్ళలేదు" అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. "బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఇప్పుడు సభా మర్యాదలు మంటగలుపుతోంది. బీఆర్ఎస్ సభ్యుల తీరు విచారకరం" భట్టి అన్నారు. అయితే బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

**కేటీఆర్ వర్సెస్ సీఎం, మంత్రులు...**

అంతకుముందు ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అన్నట్లుగా పరిస్థితులు మారాయి. "బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏది" అని కేటీఆర్ ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ - తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావని.. ఉన్నవి పోతాయన్నారని తెలిపారు. "బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదు" అని ప్రశ్నించారు. అయితే కేటీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు అడ్డుకోవడంతో.. కేటీఆర్ వర్సెస్ మంత్రులు అన్న విధంగా సభలో సీన్ మారిపోయింది. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని మంత్రి తెలిపారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారంటూ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు.. చేయండి. మూసీని లండన్ చేస్తాం అంటున్నారు.. చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాము. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్ రెడ్డి ఓ రేంజిలో స్పందిస్తూ స్ట్రాంగ్ కౌంటర్లు ఇచ్చారు.

## సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

సమాధానం ఇచ్చారు. గనుల కేటాయింపులో పారదర్శకత ఉండేందుకే వేలం ప్రక్రియను చేపడుతున్నామని, ఇందులో ప్రభుత్వాలతో పాటుగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు.

**ప్రధాని మోదీకి ఎంపీ బాలశౌరి ధన్యవాదాలు..**

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇచ్చి వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.9,151 కోట్లు కేటాయించినందుకు ప్రధాని మోదీకి మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ధన్యవాదాలు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు రావాలని, రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్వే అభివృద్ధి పనుల నిమిత్తం మరిన్ని నిధులు కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం – నర్సాపురం రైల్వే లైన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ముఖ్యంగా మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ లైన్‌ను నిర్మిస్తే దివిసీమ ప్రజానీకానికి ఉపయోగకరంగా ఉంటుందని అభిలాష వ్యక్తం చేశారు. గుడివాడ నియోజకవర్గం వడ్లమన్నాడు రైల్వే స్టేషన్‌లో కొన్ని రైళ్లకు స్టాప్‌లు ఇవ్వాలని ఎంపీ బాలశౌరి కోరారు. గతేడాది అక్టోబర్‌లో నిలిచిపోయిన మచిలీపట్నం నుంచి తిరుపతి వయా ధర్మవరం రైలు సర్వీసును భక్తుల కోరిక మేరకు పునరుద్ధరించాలని ఎంపీ బాలశౌరి అభ్యర్థించారు.

## సీఎం రేవంత్ నోటికొచ్చింది మాట్లాడుతున్నడు..

**సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం**



ముఖ్యమంత్రి రేవంత్ నోటికొచ్చింది మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు అనంతరం సభ రేపటికి వాయిదాపడింది. అనంతరం సీఎం వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు సభలాబీ నుంచి మీడియా పాయింట్ వరకు నిరసన వ్యక్తం చేశారు. ఆ తర్వాత మీడియా పాయింట్ వద్ద సబితా ఇంద్రారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభలో తన పేరును ప్రస్తావించి.. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని.. దొంగల్లా పారిపోయారంటూ మండిపడ్డారు. సభలో సభ్యులను అవమానిస్తున్నారని.. ఏం మొహం పెట్టుకొని వచ్చారంటారా?.. పార్టీ మారానని అడిగి హక్కు మీకెక్కడిదంటూ నిలదీశారు. తాను పార్టీ మారలేదని.. గెంటివేశారన్నారు. దేశంలో చాలామంది పార్టీలు మారుతారన్నారు. రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని.. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్ అవుతుందననారు. మీ వెనకున్న అక్కలే మిమ్మల్ని ముంచారని సీఎం అన్నారని.. మిమ్మల్ని కూడా ముంచుతారని కేటీఆర్‌తో సీఎం అన్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నోటికి ఏదొస్తే మాట్లాడుతున్నారన్నారు. సోనియా మొదలు సబిత వరకు అందరిపై సీఎం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని.. మహిళలపై సీఎంకు గౌరవం లేదు.. ఏం మాట్లాడాలో కూడా తెలియదన్నారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి రాకముందే ఆ పార్టీకి మేం సేవలందించామన్నారు. నేను, సునీత పార్టీకి మోసం చేశామని రేవంత్ మాట్లాడారన్నారు. రేవంత్‌ను కాంగ్రెస్‌లోకి రావాలని కోరడమే నేను చేసిన తప్పు అన్నారు. ఆడబిడ్డలు, క్షేమం కోరుకుంటారు.. నమ్మిచన వారికి ప్రాణం ఇస్తారని.. ఈ రోజు జరిగిన అవమానం సునీత, సబితకు మాత్రమే కాదన్నారు. సభలో జరిగిన దానిపై ప్రతి ఇంట్లోని ఆడపిల్లలు ఆలోచిస్తున్నారని.. సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**సభలో సబితను అవమానించారు : సునీతా లక్ష్మారెడ్డి**

ఆ రోజు నిండుసభలో ద్రౌపదిని అవమానించారని.. ఈ రోజు సభలో సబితను అవమానించారని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం మాటలు మహిళలను గాయపరుస్తున్నాయని.. చేసిన తప్పునకు సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర మహిళలను అగౌరవపరిచేలా మాట్లాడారని.. మాకు మాట్లాడే అవకాశం కల్పిస్తారనుకున్నామని.. సభలో మాకు మైక్ ఇవ్వకుండా మా గొంతులు నొక్కేశారన్నారు. పార్టీ మారారని అంటున్నవాళ్లు ఏ పార్టీ నుంచి వచ్చారో ఆలోచించుకోవాలని హితవు పలికారు. తనను, సబిత, డీకే అరుణను పార్టీ నుంచి పంపించింది మీరు కాదా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్‌లో మహిళలకు గౌరవం లేదని.. కాంగ్రెస్ పార్టీని మేం చేశామని సీతక్క అంటుందని.. సీతక్క ఏ పార్టీ నుంచి వచ్చిందంటూ సునీతా లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.

## తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణ చేసిన జిష్ణుదేవ్ వర్మ..

-మొదటిపేజీ తరువాయి



గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పలువురు కిషన్‌రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇదిలా ఉండగా.. గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసిన జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వారు కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. ఈ క్రమంలో ఆయనకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది.

# ప్రయివేటు రంగంలో ఉద్యోగానికి 610 జీవో, ముల్కీ రూల్స్ అవసరం లేదు



**హైదరాబాద్ :** ప్రయివేటు రంగంలో ఉద్యోగాలకు 610 జీవో, ముల్కీ రూల్స్ అవసరం లేదని, అవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తాయని సీఎం రేవంత్ రెడ్డికి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. శాసనసభలో ద్రవ్య వినియమ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పాలసీలు తెస్తామన్నారు కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పాలసీ తేలేదు. కేసీఆర్ అంటే జలసీ తప్ప.. ఏ పాలసీ తేలేదు. మహేశ్వరంను న్యూయార్క్‌లా, మూసీని లండన్ థేమ్స్ నదిలా మారుస్తాం అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏంటో ప్రజలు తేల్చుతారు. నేను చదువుకుని వచ్చాను. నేను రెండు మాస్టర్ డిగ్రీలు చదివాను. పుణెలో మాస్టర్స్‌లో బయోటెలక్నాలజీ చేశాను. న్యూయార్క్ వెళ్లి ఎంబీఏ చేశాను. గుంటూరులో కూడా ఇంటర్ చదివాను. అంతటా చదివాను. సర్టిఫికెట్లు చూపే పరిస్థితి నాకుంది. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. వారు ఎక్కడ చదువుకున్నారో నాకు తెల్వదు. ఏం చదువుకున్నారో తెల్వదు. నేనైతే కష్టపడ్డాను.. ఉద్యోగం సంపాదించాను. అదే ఉద్యోగం మీద ఇండియాకు వచ్చాను. మరి నాకు ఇంటెలిజెన్స్ ఉందా లేదా అంటే నేను పోటీ పరీక్షలు రాశాను. ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యాను. ముఖ్యమంత్రి గతం గురించి నాకు తెల్వదు కానీ ఆయన గురించి రకరకాలుగా చెప్తారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏందో అందరూ విన్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

**పదేండ్ల క్రితం రేవంత్ మంచి స్నేహితులు..**

ఇక రేవంత్ రెడ్డి చాలా అదృష్టవంతులు. చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన గురించి గొప్పగా చెబుతున్నాను. రేవంత్ రెడ్డి దాదాపు 18 ఏండ్ల నుంచి నాకు తెలుసు. మంచి మిత్రులు.. చాలాసార్లు బయట మాట్లాడుకున్నాం. గత 10 ఏండ్లలో చెడింది.. అదే వేరే విషయం అని కేటీఆర్ తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. నేను కొండారెడ్డిపల్లి, తాండ్ర, వనపర్తి, హైదరాబాద్‌లో ప్రభుత్వ విద్య అభ్యసించాను. నేనేం జ్ఞానం కోసం పక్క రాష్ట్రాలకు పోలేదు. గుంటూరు కూడా పోలేదు. 610 జీవో, ముల్కీ రూల్స్ అప్లై చేసినా.. తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి నాకు అర్హత ఉంది. మరి గుంటూరులో చదువుకున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదు అని రేవంత్ వ్యాఖ్యానించారు. వెంటనే కేటీఆర్ స్పందిస్తూ.. గుంటూరులో 11, 12 చదివాను. విజ్ఞాన్‌లో చదివాను అనే విషయం చెబుతూనే ఉన్నాను. దాచడం లేదు. కానీ ప్రయివేటు రంగంలో ఉద్యోగం సంపాదించాను. 610 జీవో ప్రయివేటు రంగంలో వర్తించదు.. కేవలం ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తుందన్న విషయం గ్రహించాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి జూలై 31:** మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో ఇటీవల మరణించిన కామ్రేడ్ చింతోజు వెంకటాచారి కుటుంబాన్ని అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న లూనావత్ మంగ్యా నాయక్ మరియు లూనావత్ రామచంద్ర నాయక్ ల కుటుంబాలను తమ్మినేని వీరభద్రం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట కరుణశ్రీ మట్ట కృష్ణారావు సిపిఎం మండల కమిటీ సభ్యుడు దాసరి మహేందర్ గ్రామ కమిటీ సభ్యులు పుసులూరి వీరభద్రం మందడి ఆనందరావు మాజీ సర్పంచి భూక్యా వెంకన్న వల్లపు దాసు భద్రయ్య షేక్ జావిద్ భాషా అనిత తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జూలై 31:** యువత మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అడ్డ గూడూరు పోలీసులు పిలుపునిచ్చారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి కల్తీ కల్లు వినియోగం వలన జరిగే అనర్థాలు పై రూపొందించిన గోడ పత్రిక ను అడ్డ గూడూరు పోలీసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు పోలీసులు మాట్లాడుతూ గంజాయి కి బానిసలై యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలు యువకులు స్వయంగా ముందుకు వచ్చి గంజాయి మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడే వారి సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు పోలీసులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బదిలీ పై వెళ్తున్న కార్యదర్శులను సన్మానించిన మండల అధికారులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జూలై 31:** గత కొన్ని సంవత్సరాలుగా అడ్డ గూడూరు మండలం కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించే బదిలీపై వెళ్తున్న కంచుగట్ల కృష్ణయ్య ను మరియు అడ్డ గూడూరు పరిసర ప్రాంతాలలో కార్యదర్శులుగా పని చేసిన పలువురిని బుధవారం నాడు మండల పరిషత్తు కార్యాలయంలో అడ్డ గూడూరు మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య ఎంపీ ఓ ప్రేమలత పంచాయతీ కార్యదర్శులు గ్రామ పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అడ్డ గూడూరులో ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలి

సీఎంకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జూలై 31:** సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూరు మున్సిపాలిటీలో కోర్టు నిర్మించాలని తుంగతుర్తి లో ఇండస్ట్రియల్ పార్కును అడ్డ గూడూరు మండల కేంద్రంలో పారిశ్రామిక శిక్షణ కళాశాలను (ఐటిఐ కాలేజీ )మంజూరు చేయాలని కోరుతూ పలు ప్రతిపాదనలు కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

## బోడుప్పల్ సమస్యలపై కలెక్టర్ ను కలిసిన మేయర్ అజయ్ యాదవ్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జూలై 31:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ ను బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లోని ప్రధాన సమస్యలపై చర్చించారు. కలెక్టర్ సమస్యలపై సానుకూలంగా స్పందించారని మేయర్ తెలియజేశారు. మేయరు తో పాటు డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్ కార్పొరేటర్లు 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మ రెడ్డి 14 వ డివిజన్ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# అపక్ (ఎపిఎసిఎఫ్ఎస్) ఫైనాన్స్ సంస్థ వేధింపుల ఆపాలి

ఈఎమ్ఐ లు కదుతామన్నా ఇంటికి తాళాలు వేస్తామని బెదిరింపులా...

అపక్ ఫైనాన్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతి మేల మానిక్



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి జులై 31:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎపక్ ఫైనాన్స్ వేధింపులు వెంటనే ఆపాలని ఈఎంఐ కదుతామన్నా ఇంటికి తాళాలు వేస్తామని బెదిరింపులకు పాల్పడడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతి మేల మానిక్ అన్నారు ఈ రోజు సుందరయ్య భవన్ లో బాధితుడు తుడుము రాజు శ్రావణి తో కలిసి అతిమేల మానిక్ మాట్లాడుతూ కొండాపూర్ మండలం ఆనంత సాగర్ గ్రామానికి చెందిన తుడుము రాజు గత రెండు సంవత్సరాల క్రితం లోన్ తీసుకున్నాడు రెండు సంవత్సరాలుగా ఈఎంఐ లు కడుతూ వస్తున్నారు కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురి కావడంతో ఆర్థిక పరిస్థితులు బాగా లేక గత నాలుగు నెలలుగా ఇఎంఐలు కట్టలేదు దీంతో నోటీసులు ఇస్తామని ఇంటికి తాళాలు వేస్తామని ఊర్లో చాటింపు చేస్తామని పత్రికలలో వేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరిస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు రెండు మూడు రోజులు టైం ఇస్తే ఈఎంఐలు కడతామని బాధితులు చెప్పినా వినకుండా మా హెడ్ ఆఫీస్ కలకత్తాకు పోయి మాట్లాడుకోవాలని చెప్పడం దుర్మార్గమని అన్నారు అపక్ ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వినియోగదారులను వేధింపులకు పాల్పడుతున్న ఫైనాన్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వేధింపులు ఆపకపోతే ఫైనాన్స్ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం సంగారెడ్డి పట్టణ కార్యదర్శి యాదగిరి సిపిఎం నాయకులు అశోక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ న్యాయవాది సుభాష్ డివైఎఫ్ఐ నాయకులు సాయికుమార్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్ అజయ్ యాదవ్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జూలై 31:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ లో 40 లక్షల రూపాయల వ్యయంతో రూపొందించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ మేరకు 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ డిప్యూటీ మేయర్ పాల్గొని నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం అభివృద్ధి పథంలో బోడుప్పల్ ను తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతామని తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. డివిజన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దం రామచందర్ అధ్యక్షులు శివ గౌడ్ తోట నర్సింహా భాస్కర్ నరసింహ జైపాల్ రెడ్డి యాదగిరి ప్రసాద్ తోట కృష్ణ రాము సాయి తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడ లో టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

నూతన అధ్యక్షులుగా వనం వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా రాళ్ల బండి కిరణ్ కుమార్





**షణ్ముఖ వెలుగు ఘట్ కేసర్ ప్రతినిధి జులై 31:** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం లోని చౌదరి గుడా గ్రామంలో స్థానిక క్రికెట్ గ్రౌండ్ ఆవరణలోనే శోభ మిని ఫంక్షన్ హాల్ లో ఎన్ సి టి ఏ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. 200 మంది పైగా ఉపాధ్యాయులు రిటైర్మెంట్ టీచర్స్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. స్థానిక చౌదరి గూడ కొర్రెముల జోడి మెట్ల వెంకటాపురం నివాసంలో ఉండే టీచర్స్ ఐక్యత సహకారం సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన ఈ సంఘంలో పరపతి సహకార సంఘం కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు సంఘం మాజీ అధ్యక్షుడు పాలడుగు రవీందర్ రెడ్డి 115 గజాల స్థలం సంఘం కార్యాలయ ఏర్పాటుకు చౌదరి గుడా లో విరాళంగా అందజేశారు సంఘం పక్షాన రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గౌరవ సలహాదారులు వ్యవస్థాపకులు అధ్యక్షులు తొంట సత్యనారాయణ, మాజీ కార్యదర్శి పట్ల రమేష్ మైలారం సత్తయ్య మాజీ ఉపాధ్యక్షుడు ఆనంద్ రెడ్డి సీనియర్ గౌరవ సలహాదారు శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు . నూతన కార్యవర్గంలో అధ్యక్షుడుగా వనం వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఎర్రబెల్ల నాగ మల్లు ముక్కర్ల లక్ష్మి ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కిరణ్ కుమార్ సహాయ కార్యదర్శులు దొడ్డి రవి పి శివ నారాయణ కోశాధికారిగా తొంట కృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ నోముల రాములు భాగ్యలక్ష్మి గౌరవ సలహాదారులు తొంట సత్యనారాయణ పాలడుగు రవీందర్ రెడ్డి తిరుమల్ రెడ్డి భాను ప్రసాద్ శ్రవణ్ కుమార్ తదితరులు ఎన్నికయ్యారు.

## లక్ష్మీ నరసమ్మ కు నివాళులర్పించిన బైరి విశ్వనాథం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అనుముల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నలవాల సోమలింగం గౌడ్ నరసింహులు గౌడ్ ల మాతృమూర్తి నలవాల లక్ష్మీ నరసమ్మ దశదిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఉపేందర్ గౌడ్ గడ్డ మీది రాజు గౌడ్ బైరి రమేష్ గౌడ్ కుమ్మరిండ్ల బాల నర్సయ్య గౌడ్ దూడల రమేష్ గౌడ్ మాసాపేట నరేందర్ గౌడ్ తాటి పాముల అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర శర్మ జీ కు ఘన వీడ్కోలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన మందిర్ ఆవరణలో మేనేజర్ నరేంద్ర శర్మజీ కి బుధవారం సిబ్బంది శాలువాతో సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. అలాగే నూతనంగా వచ్చిన మేనేజర్ జయప్రకాష్ జైన్ ను శాలువాతో సత్కరించి స్వాగతం చెప్పారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టబోయిన రమేష్ అమ్మగారి యాదగిరి తోడేటి రాములు అమ్మగారి బాలయ్య మామిండ్ల మంగమ్మ గడ్డం భారతమ్మ బాలకృష్ణ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక అత్యాచారం కేసులో 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించిన న్యాయస్థానం




**షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి జులై 31:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల వెంగళాయిపేట గ్రామానికి చెందిన కొలిపాక అంజయ్య 66 అను వృద్ధుడు అదే గ్రామానికి చెందిన 6 సంవత్సరాల మైనర్ బాలికను ఇంటికీ తీసుకెళ్ళి అత్యాచారం చేసిన కేసులో 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ బాధితురాలికి 3 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని జగిత్యాల జిల్లా సెషన్ న్యాయమూర్తి జస్టిస్ నీలిమ తీర్పును వెలువరించారు. ఇట్టి కేసులో ఆధారాలను సేకరించి కోర్టులో నిందితుడికి శిక్ష పడేలా ముఖ్య పాత్ర పోషించిన ఎస్సై సి హెచ్ సతీష్, ఎస్డిపిఓ ఎన్ వెంకటస్వామి డి. రఘు చందర్ పీపీ జె మల్లికార్జున్ డబ్ల్యూపీసీ కే మమత సీడిఓ వి సాగర్ పీఎస్ ఎమ్ కిరణ్ కుమార్ సిఎం ఎస్ ఎస్సై రాజు నాయక్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com